

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

## మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 5 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కేటీఆర్ ఈ నెల 10న మిర్యాలగూడకు రానున్నారని, ఈ సందర్భంగా రాజీవ్ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఎస్వీ గార్డెన్‌లో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కేటీఆర్ పట్టణంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. సభకు ప్రజలు, కార్యకర్తలు భారీగా హాజరయ్యేలా బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, పార్టీ గ్రామ కమిటీలు ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ సభతో ప్రతిపక్ష నాయకుల గుండెలు జారి పోయేలా ప్రజలను సమీకరించాలన్నారు. సమావేశంలో ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళ, సీనియర్ నాయకులు నూకల హన్మంతరెడ్డి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు తిరునగరు భార్గవ్, కుర్రవిష్ణు, జొన్నలగడ్డ రంగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మట్టపల్లి సైదులు యాదవ్, పిరిగి ప్రసాద్, మార్కెట్ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ పాలనలో అన్నీ సంచలనాలే

- తొమ్మిదేండ్లుగా జోరుగా అభివృద్ధి, సంక్షేమం
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- సూర్యాపేటలో 1000 పడకల ప్రభుత్వ దవాఖాన భవనానికి శంకుస్థాపన



పెన్‌పహాడ్ : చీదెళ్లలో గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 5 : ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో అన్ని రంగాల అభివృద్ధితో పాటు మెరుగైన ప్రభుత్వ వైద్యం, వైద్య విద్య మరింత చేరువయ్యాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన వెయ్యి పడకల ప్రభుత్వ సర్వజన వైద్యశాల (టీచింగ్ ఆస్పత్రి, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి) భవనానికి గురువారం మంత్రి శంకుస్థాపన చేసి మాట్లాడారు. పోరాడి సాధించిన తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడం కోసం నూతన జిల్లాలను ఏర్పాటు చేయడమే కాకుండా జిల్లాకో మెడికల్ కళాశాల ప్రసాదించడంతో అన్ని రంగాల అభివృద్ధితో పాటు వైద్య ఆరోగ్య సేవల్లోనూ యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లా కేంద్రంగా ప్రకటించబడి మెడికల్ కళాశాల ఏర్పాటుతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటు వైద్య విద్య మరింత చేరువైందన్నారు. దేశానికి మరో 150 మంది వైద్యులను అందించే అవకాశాన్ని కోల్పోవద్దన్న సంకల్పంతో ప్రకటించిన ఏడాదిలోనే కళాశాల ప్రారంభించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సూర్యాపేట జనరల్ ఆస్పత్రిలో వైద్య సిబ్బంది, విద్యార్థులు, వైద్యేతర సిబ్బంది కృషితో కొవిడ్ కాలంలో వేలాది మంది రోగుల ప్రాణాలు నిలబెట్టగలిగామన్నారు. సూర్యాపేట ఆస్పత్రిలో చుట్టు పక్కల జిల్లాల నుంచే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఇక్కడికి వచ్చి వైద్య సేవలు పొందడం గొప్ప విషయమన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని రకాల సౌకర్యాలు జిల్లా జనరల్ ఆస్పత్రిలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అంతేకాకుండా మారుమూల ప్రాంతాలకు సైతం వైద్య సేవలను విస్తరించాలనే లక్ష్యంతో పల్లె, బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. వందల రకాల పరీక్షలను ఉచితంగా అందించాలనే సంకల్పంతో మెడికల్ హబ్‌లను ఏర్పాటు చేయగా ప్రజలంతా సద్వినియోగం చేసుకుంటున్నట్లు వెల్లడించారు. భవిష్యత్‌లోనూ మరిన్ని సేవలను కొనసాగిస్తూ సూర్యాపేటను చరిత్రలో నిలిచేలా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శారదాదేవి, జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ దండ మురళీధర్‌రెడ్డి, వైద్యులు రమేశ్‌నాయక్, యశ్వంత్, భైరు వెంకన్న, కౌన్సిలర్ సిరువేళ్ల లక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

మాడ్గులపల్లి, అక్టోబర్ 5 : రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో రూ.5 కోట్లతో నిర్మించనున్న కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల భవనానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. గత పాలకులు తెలంగాణ ప్రాంత విద్యాసంస్థలను పట్టించుకోలేదన్నారు. దాంతో పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తూ గురుకులాలను ఏర్పాటు చేసి, పేద విద్యార్థులకు కార్పొరేట్‌స్థాయి విద్యను అందిస్తున్నారని పేర్కొన్నారు. మన ఊరు –మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు అధిక నిధులు కేటాయించి మౌలిక వసతులు కల్పిస్తున్నదన్నారు. పేద విద్యార్థులకు సైతం వైద్య విద్యను అందించేందుకు ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ హయాంలో కుంటుపడిన గ్రామాలు నేడు సీఎం కేసీఆర్ సారథ్యంలో అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం గృహలక్ష్మి పథకానికి అర్హులైన వారికి మంజూరు పత్రాలను, గ్రామాలకు క్రీడా కిట్లను, మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, ఎస్ఐ సునీత, పీఆర్ ఏఈ నరేశ్, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మంద సైదిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండల్ వివేక్‌రెడ్డి, వెన్న శ్రవణ్‌రెడ్డి పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శులకు స్పోర్ట్స్ కిట్లు అందిస్తున్న ఆగ్రోస్ చైర్మన్ విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ సరళాహన్మంతరెడ్డి

## క్రీడాకారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 5 : రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నదని ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు క్రీడా కిట్లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 46 గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి గ్రామానికి క్రీడాకిట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, ఎంపీఓ వీరారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గొడవల్లి వెంకటరమణాచౌదరి పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు

- జిల్లా ఉద్యాన వన అధికారి శ్రీధర్

ఆత్మకూర్.ఎస్, అక్టోబర్ 5 : ఆయిల్‌పామ్ సాగుతో రైతులు లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన వన, పట్టు శాఖ అధికారి శ్రీధర్ అన్నారు. గురువారం ఏపూరు రైతు వేదికలో రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించి మాట్లాడారు. మండలంలో పుష్కలంగా నీటి వనరులు, మంచి సారవంతమైన ఎర్ర నేలలు, ఇసుక నేలలు ఉన్నాయి. ఆయిల్‌పామ్ పంట ఒకసారి వేసుకుంటే 25 నుంచి 30 సంవత్సరాల పాటు ప్రతి నెల దిగుబడిని తీసుకోవచ్చు. నమ్మకమైన బై బ్యాక్ ఉన్నటువంటి పంట అని తెలిపారు. ఈ పంటకు కోతుల సమస్య, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం జరుగదన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన గొర్రెలు, మేకల పెంపకం, పాడి పరిశ్రమ, నాటుకోళ్ల పెంపకం చేపట్టవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఓ దివ్య, ఏఈఓ శివమూర్తి, రైతుబంధు సమితి సభ్యులు దామిడి శ్రీనివాస్, కనాల మల్లారెడ్డి, కారింగుల లింగయ్య, దామిడి రాజు, వీరారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు వెలువరిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635 |
| హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638 |
| మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | చౌటుప్పల్: 9182777638 |



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

## పట్టణాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా, అక్టోబర్ 5 : పట్టణాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో ఎమ్మెల్సీ నిధులతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అనుముల, తిరుమలగిరి సాగర్ ఎంపీపీలు సుమతీ పురుషోత్తం, ఆంగోతు భగవాన్ నాయక్, రైతుబంధు సమితి అధ్యక్షుడు రావుల చినభిక్షం, వార్డు కౌన్సిలర్లు ఆన్నెపాక శ్రీనివాస్, వర్రా వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరెల పంపిణీ



మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ టౌన్, అక్టోబర్ 5: బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందించిన చీరెలను గురువారం పట్టణంలోని 48 వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కమిషనర్ పూర్ణచందర్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 48 వార్డుల్లో 35,514 చీరెలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో మెప్మా టీఎంసీ బక్కయ్య, సీఓలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గౌడ సంఘం సూర్యాపేట పట్టణాధ్యక్షుడిగా వెంకన్నగౌడ్

బొడ్రాయిబజార్, అక్టోబర్ 5 : తెలంగాణ గౌడ సంఘం సూర్యాపేట పట్టణ అధ్యక్షుడిగా పల్స వెంకన్నగౌడ్ నియమితులయ్యారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కక్కిరేణి నాగయ్యగౌడ్ గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పల్స వెంకన్నగౌడ్ మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్, జిల్లా అధ్యక్షుడు నాగయ్యగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.